సన్నూరు ఆలయాన్ని పరిశీలించిన ఎర్రబెల్లి

పనులను పరిశీలిస్తున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

వర్ధన్నపేట, ఫిబ్రవరి 11: రాయపర్తి మండలం సన్నూరు వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదివారం పరిశీలించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో చేపట్టిన పనులను దయాకర్‌రావు పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. బీఆర్ఎస్ సర్కారు తెలంగాణలోని ఆలయాలను ఎంతో అభివృద్ధి చేసిందన్నారు. ఆయన వెంట ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మధు, సంతోష్‌గౌడ్, అప్రఫ్ పాషా, ఎంపీటీసీ గోవింద్‌నాయక్, సారయ్య, ఎల్లయ్య, జగన్, రవి ఉన్నారు.

లక్ష్మీనగర్‌లో బొడ్రాయికి భూమిపూజ

భూమిపూజలో పాల్గొన్న నన్నపునేని నరేందర్

కరీమాబాద్, ఫిబ్రవరి 11: గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోరారు. 32 డివిజన్ లక్ష్మీనగర్‌లో ఏర్పాటు చేసిన బొడ్రాయి భూమిపూజలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. ఆయన వెంట కార్పొరేటర్ పల్లం పద్మ, బీఆర్ఎస్ నాయకుడు పల్లం రవి, బొడ్రాయి కమిటీ ప్రతినిధులు బత్తిని లింగయ్య, శివరాజు, చితంపట్ల మురళి, రవీందర్ ఉన్నారు. అలాగే, 40వ డివిజన్ నాన మియాతోటలో ఏర్పాటు చేయనున్న భూలక్ష్మి, శ్రీలక్ష్మీ గ్రామదేవతల ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. కార్పొరేటర్ రవి పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో భక్తుల సందడి

ఆలయంలో పట్నాలు వేస్తున్న భక్తులు

ఐనవోలు, ఫిబ్రవరి 11: వారంతపు జాతరలో భాగంగా ఆదివారం ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం భక్తులతో రద్దీగా మారింది. స్వామి వారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి వందలాదిగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు పట్నాలు వేసి, బోనాలు వండి స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

బాల సంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు

పర్వతగిరి, ఫిబ్రవరి 11: బాల సంస్కార్‌తో విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందుతాయని పర్వతగిరి శ్రీరామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు చింతపట్ల సురేందర్ అన్నారు. సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివారం ఆయన మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు.

ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో అందె కల్పనకు చోటు

పురస్కారం అందుకుంటున్న అందె కల్పన

కరీమాబాద్, ఫిబ్రవరి11: ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఖిలా వరంగల్ మండలం ఉర్సు సుభాష్‌నగర్‌కు చెందిన అందె కల్పనకు చోటు దక్కింది. యోగా విభాగంలో ఆమె లెజెండరీ పురస్కారాన్ని అందుకుంది. ఆదివారం విజయవాడలో ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అండ్ తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOANS

★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

WANTED

jobs Apply Now!

WANTED HOSPITAL STAFF

★GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm
NTW-0344

వ్యవసాయ భూమి అమ్మబడును

★12ఎ|| తరి పొలము, 10ఎ|| రాగడి, వీటికి నీటి సౌకర్యం కలదు. ముస్త్యాలపల్లి గ్రామం, నడికూడ మం||, హనుమకొండ జిల్లా. ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323212

PLOT FOR SALE

★1089 గజముల ప్లాట్, సర్వే నెం. 187, L.R.S. కూడా కట్టబడినది. దర్గా గ్రామం, కాజీపేట మండలం, ఆసక్తి గల వారు సంప్ర: పి.వసంత కుమార్ రెడ్డి, సెల్: 9652225908
NTW-323213

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

చరిత్రను చెరిపే సేందుకు కాంగ్రెస్ కుట్ర

- రాజముద్రలో కాకతీయుల తోరణాన్ని తొలగిస్తామనడం వరంగల్ ప్రజలను అవమానించడమే
- సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్, ఫిబ్రవరి 11: ఓరుగల్లు చరిత్రను చెరిపేసేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవగాహన లేనివాళ్ల చేతిలో అధికారం పెడితే అడ్డదిడ్డంగా పాలన చేస్తారని ఎద్దేవా చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగంలో రాష్ట్ర ప్రభుత్వ రాజముద్రలో కాకతీయ కళాతోరణాన్ని తొలగిస్తామనడం వరంగల్ ప్రజలను అవమానించడం, ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని అన్నారు. తెలంగాణ చరిత్రకు ఆనవాళ్లయిన కాకతీయ కళాతోరణం, చార్మినార్‌ను ప్రభుత్వ చిహ్నం నుంచి తొలగిస్తామనడం ఆయన అనాలోచిత, అవగాహన రాహిత్యానికి నిదర్శనమన్నారు. చరిత్రను తుడిచేసేందుకే ఈ ఆలోచన చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రాన్ని పరిపాలించడం చేతకాక గత పాలనను నిందించడం తగదని హితవు పలికారు. సీఎం రేవంత్ వ్యాఖ్యలపై జిల్లా నుంచి ప్రతి నిధ్యం వహిస్తున్న మంత్రులు ఆత్మవిమర్శ చేసుకోవాలని సూచించారు. ఆయన చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని కోరారు. వరంగల్ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాకతీయులు తవ్వించిన చెరువులను విధ్వంసం చేస్తారా? యునెస్కో గుర్తించిన రామప్ప కట్టడం, ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం, పాకాల చెరువును చరిత్రలో లేకుండా చేస్తారా? అని ప్రశ్నించారు. కాకతీయులు తెలంగాణలో ఓరుగల్లుతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఇతర అనేక ప్రాంతాలను పరిపాలించారని గుర్తుచేశారు. కాకతీయుల పాలనను గొప్పదని కాంగ్రెస్ కేంద్ర నాయకులు కొనియాడారని, కాకతీయ ఉత్సవాలు నిర్వహించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని, అది మరిచిన రేవంత్‌రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వేయిస్తంభాల గుడి, ఖిలావరంగల్‌లో నిర్మించిన కోటలు కాకతీయుల చరిత్రకు ఆనవాళ్లు అని, చరిత్రలో జరిగిన మంచిని ఎవరైనా ఆచరించాలన్నారు. వరంగల్ మేధావులు, నాయకులు,కవులు, రచయితలు, చరిత్రకారులు వెంటనే స్పందించి సీఎం రేవంత్‌రెడ్డి చరిత్ర విధ్వంసానికి పన్నుతున్న కుట్రను తిప్పి కొట్టాలని కోరారు. అందెశ్రీ రాసిన 'జయహే తెలంగాణ జననీ జయకేతనం..' పాటను రాష్ట్ర గీతంగా ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని, అదేపాటలో 'కాకతీయ కళాప్రభల క్రాంతిరేఖ రామప్ప, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్' అంటూ రాశారని తెలిపారు. దీన్ని రాష్ట్ర గీతంగా తీసుకున్నప్పుడు తెలంగాణ చరిత్రకు సాక్షాలైన కాకతీయ తోరణం, చార్మినార్‌ను తొలగించాలనుకోవడం సీఎం ఆలోచనా విధానానికి, అవగాహన రాహిత్యానికి, పరిపక్వతకు అద్దం పడుతోందన్నారు.

బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

నడికూడ, ఫిబ్రవరి 11 : మండలంలోని చర్ల పల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ గట్టు భరత్ ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. భరత్ కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలోని సిరిసేడులోని తన బంధువుల ఇంటికి బైక్‌పై వెళ్లి చర్లపల్లికి తిరిగి వస్తుండగా బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్ర గాయాలు కాగా, అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చోరీలు చేస్తున్న వ్యక్తి అరెస్ట్

గీసుగొండ, ఫిబ్రవరి 11 : చోరీలకు పాల్పడుతున్న తిరుపతి ప్రసాద్‌ను ఆదివారం అరెస్టు చేసినట్లు సీఐ బాబులాల్ తెలిపారు. గొర్రెకుంట క్రాస్ రోడ్డులో కారును ఆపి తనిఖీ చేయగా, ఎలాంటి పత్రాలు లేకపోవడంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా, గత ఏడాది ఏప్రిల్‌లో గొర్రెకుంటలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం చేసి బంగారంతో పాటు నగదు ఎత్తికెళ్లినట్లు చెప్పాడు. ఆ సొమ్మును హైదరాబాద్‌లో అమ్మి కారు కొనుగోలు చేశానని తెలిపాడు. అతడిపై కేసు నమోదు చేసి కారును సీజ్ చేసినట్లు సీఐ చెప్పారు.

గుడిసెవాసులపై దాడి

కరీమాబాద్, ఫిబ్రవరి 11 : ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని రెండేళ్లుగా నివాసం ఉంటున్న వారిపై దాడి చేసిన ఘటన మల్లు స్వరాజ్యం నగర్-2లో జరిగింది. ఆదివారం ఉదయం కొందరు వ్యక్తులు వచ్చి పది గుడిసెలను ధ్వంసం చేసి ఖాళీ చేయాలని బెదిరించారని బాధితులు తెలిపారు.

చలివాగు కాంట్రాక్టర్‌కు నోటీసులు జారీ

శాయంపేట, ఫిబ్రవరి 11 : చలివాగు ప్రాజెక్టు మరమ్మతులు ప్రారంభించకపోవడంతో సంబంధిత కాంట్రాక్టర్‌కు అధికారులు నోటీసులు జారీ చేశారు. ప్రాజెక్టును అభివృద్ధి చేసేందుకు కేసీఆర్ సర్కారు రూ.10.30 కోట్లు మంజూరు చేసింది. అక్టోబర్‌లో టెండర్ ప్రక్రియ పూర్తి కాగా, కాంట్రాక్టర్ ఏడాదిలోపే పనులు పూర్తి చేసేందుకు అగ్రిమెంట్ చేసుకున్నాడు. కానీ ఇప్పటికీ పనులు మొదలు కాలేదు. దీంతో నోటీసులు జారీ చేసినట్లు డీఈ గిరిధర్ చెప్పారు. కాగా, చలివాగు ప్రాజెక్టు మరమ్మతుల్లో జాప్యం జరుగుతున్నది వాస్తవమేనని ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర్లు అన్నారు. నాలుగైదు రోజుల్లో పనులు చేపట్టకపోతే టెండర్ రద్దు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

'సైబర్ నేరాలపై జాగ్రత్త'

చెన్నారావుపేట, ఫిబ్రవరి 11: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నెక్కొండ సీఐ చంద్రమోహన్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు కోనాపురం గ్రామంలో శనివారం రాత్రి పోలీస్ కళాబృందంతో బాల్య వివాహాలు, రోడ్డు ప్రమాదాలు, బాల కార్మికులు, సీసీ కెమెరాలు, గంజాయి వంటి నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై శ్రీనివాస్, ఏఎస్సై లక్ష్మణమూర్తి పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్ల బాధ్యతల స్వీకరణ

మడికొండ, ఫిబ్రవరి 11 : మడికొండ ఇన్‌స్పెక్టర్‌గా ప్రతాప్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన గుజ్జెటి వేణు వరంగల్ టాస్క్‌ఫోర్స్‌కు బదిలీ కాగా, నిజామాబాద్ కమిషనరేట్‌లో పని చేసిన ప్రతాప్ ఇక్కడకు వచ్చారు.

శాయంపేటలో..

శాయంపేట : శాయంపేట సీఐగా రంజిత్‌రావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. భూపాలపల్లి జిల్లా కాటారం సీఐగా పనిచేస్తున్న రంజిత్‌రావు బదిలీపై ఇక్కడికి వచ్చారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరాటే మాస్టర్లు

కరాటే పోటీల్లో నర్సంపేట విద్యార్థుల ప్రతిభ

నర్సంపేట రూరల్, ఫిబ్రవరి 11: రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో నర్సంపేట విద్యార్థులు ప్రతిభ చాటారు. ఏటూరునాగరంలో ఆదివారం నిర్వహించిన పోటీల్లో నర్సంపేట మినీ స్టేడియం గ్లోబల్ చోటోఖాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు విజేతలుగా నిలిచారు. కటాఫ్ 18 ఏళ్ల బాలికల విభాగంలో సమత, సాహితి 12 బంగారు పతకాలు సాధించారు. బాలుర 12 ఏళ్ల విభాగంలో ఆకాష్, 14 ఏళ్ల విభాగంలో రిత్విక్‌చంద్ర, విష్ణేశ్వరచారి, అర్జున్‌చంద్ర, సాన్విత్‌రిషి, పునిత్‌సాయి వెండి పతకాలు సాధించగా, మాస్టర్లు అభినందించారు.

ఫిట్స్ లక్షణాల గుర్తింపుపై వర్క్‌షాప్

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్ సుధాకర్

వరంగల్‌చౌరస్తా, ఫిబ్రవరి 11 : ఫిట్స్ లక్షణాలు, తీవ్రతను గుర్తిస్తే మెరుగైన చికిత్సను అందించి మంచి ఫలితాలు సాధించొచ్చని ప్రముఖ సర్జన్ అప్పాల సుధాకర్ అన్నారు. ఐఎంఏ వరంగల్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధునిక యుగంలో వ్యాధి లక్షణాలను గుర్తించడం సులభతరమైందన్నారు. ఫిట్స్ నివారణకు చాలా విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యూరో ఫిజీషియన్స్ డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ గౌతమ్, డాక్టర్ నరేశ్, డాక్టర్ అరవింద్ ఫిట్స్ నివారణకు అందుబాటులోకి వచ్చిన నూతన వైద్య విధానాలను యువ వైద్యులకు వివరించారు. అనంతరం మెడికల్ కౌన్సిల్‌కు వరంగల్ విభాగం నుంచి నూతనంగా ఎన్నికైన సభ్యులు డాక్టర్ నరేశ్‌కుమార్, డాక్టర్ అజిత్ అహ్మద్, డాక్టర్ వెంకట్‌ను సత్కరించారు. గౌరవ అతిథులుగా ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ అశోక్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ సంధ్యారాణి, వరంగల్ విభాగం అధ్యక్షుడు డాక్టర్ అహ్మద్ అన్వర్, డాక్టర్ భింగి శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ శ్రవణ్‌కుమార్ హాజరయ్యారు.

రక్తదానం చేసిన విద్యార్థికి సర్టిఫికెట్ అందజేస్తున్న నిట్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి

నిట్‌లో రక్తదాన శిబిరం

హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 11 : నిట్ ఇంజినీరింగ్ బిల్డింగ్‌లో డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి ఆదివారం రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలన్నారు. సుమారు 400 మంది సభ్యులు రక్తదానం చేసేందుకు ముందుకువచ్చారని చెప్పారు. అధ్యాపక సలహాదారు ప్రొఫెసర్ ప్రకాశ్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

న్యూశాయంపేట, ఫిబ్రవరి 11 : ఉపాధ్యాయుల పదోన్నతుల్లో నెలకొన్న సందిగ్ధతను తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హంటర్‌రోడ్‌లోని దీన్‌దయాళ్ నగర్‌లోని టీఎస్‌యూటీఎఫ్ ఆఫీస్‌లో జిల్లా అధ్యక్షుడు తాటికాయల కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యాలు మంజూరు చేయాలని, సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం హామీ మేరకు వెంటనే రద్దు చేయాలన్నారు. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుజన్‌ప్రసాద్‌రావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు బద్దం వెంకట్‌రెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సదాశివరెడ్డి, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్, మర్రి అన్నాదేవి, కోశాధికారి ఎస్ఏ రవూఫ్, జిల్లా కార్యదర్శులు పాక శ్రీనివాస్, రమేశ్, శ్రీనివాస్, మైనార్టీ గురుకుల కన్వీనర్ మల్లేశ్, రవీందర్, లింగమూర్తి, కరుణాకర్ పాల్గొన్నారు.

'ఎస్వీఎస్'లో ముగిసిన స్ప్రింగ్ ఫైర్-24 సదస్సు

రచ్చ రవిని సన్మానిస్తున్న చైర్మన్ తిరుమల్‌రావు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 11: భీమారంలోని ఎస్వీఎస్ విద్యా సంస్థలో నిర్వహించిన స్ప్రింగ్ ఫైర్-24 సదస్సు ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు రంగోలి, ఫేస్ పెయింటింగ్, సౌండ్ ఆర్ట్, ట్రెజర్ హంట్, టెక్నికల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. పలు కళాశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పాలీసెట్, ఈఏపీ సెట్‌లో అవగాహన కోసం మాక్‌టెస్ట్ నిర్వహించినట్లు విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు తెలిపారు. ఈ పరీక్షలకు సుమారు 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన జబర్దస్త్ ఫేమ్ రచ్చ రవి, మిమిక్రీ ఆర్టిస్ట్ వరణ్‌ను సన్మానించారు. తర్వాత గెలుపుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి సువర్ణ, ప్రిన్సిపాల్, డీన్స్ పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసం పెంపునకు కరాటే దోహదం

సుమన్‌ను సన్మానిస్తున్న కరాటే మాస్టర్లు, నిర్వాహకులు

నర్సంపేట రూరల్, ఫిబ్రవరి 11 : ప్రతి ఒక్కరిలో ఆత్మవిశ్వాసం పెంపునకు కరాటే దోహదం చేస్తుందని సినీ నటుడు సుమన్ తల్వార్ అన్నారు. పట్టణంలోని పద్మశాలీ గార్డెన్‌లో ఆదివారం జాతీయస్థాయి కరాటే-2024 పోటీలను ఆయన ప్రారంభించారు. అనంతరం సుమన్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. విజేతలకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జ్ఞాపికలు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బిట్స్ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, కరాటే మాస్టర్లు కెవిన్ పునకోషి, మహేశ్‌కుమార్‌గౌడ్, గణేశ్, మాలాయి రవి, రచ్చ శ్రీను బాబు, రచ్చ భవానీచంద్, నాయకులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ఏజెన్సీ ప్రాంతంలో 50 ఏండ్లుగా జీవిస్తున్న గీత కార్మికులకు ఆబ్కారీ శాఖ గుర్తింపు కార్డులు ఇవ్వాలని సినీ నటుడు సుమన్ తల్వార్ కోరారు. నర్సంపేట పట్టణం సర్వాపురం, ద్వారకపేట గ్రామాల గౌడ సంఘాల ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న కంఠమహేశ్వరుడి ఉత్సవాలకు సుమన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్, జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, గౌడ సంఘం అధ్యక్షుడు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు

- గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాం
- గెలుపోటములను సమానంగా స్వీకరించాలి
- సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ సాంబశివరావు



సాఫ్ట్‌బాల్ టోర్నీ విజేతలతో సాంబశివరావు

ధర్మసాగర్, ఫిబ్రవరి 11 : మండల కేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు ఆదివారం ముగిశాయి. పోటీల్లో వివిధ జిల్లాలకు చెందిన 22 టీమ్‌లు పాల్గొన్నాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ సాంబశివరావు హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ధర్మసాగర్‌లో ఈ పోటీలను నిర్వహించామని పేర్కొన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. పోటీల్లో మెదక్ జిల్లా మొదటి స్థానంలో నిలువగా, రెండో స్థానంలో హనుమకొండ జిల్లా, మూడో స్థానంలో నిజామాబాద్ నిలిచింది. సాఫ్ట్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తాబేటి రాజేందర్, జాయింట్ కార్యదర్శి అరూరి సుమలత, కార్యదర్శి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు శోభన్ బాబు, ప్రసన్న, హసన్‌పర్తి ఎస్సై రాజు పాల్గొన్నారు.

జాతర పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

అగ్రంపహాడ్ జాతర పనులు పూర్తిచేయాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

ఆత్మకూరు, ఫిబ్రవరి 11 : అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధి పనులను ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి పరిశీలించారు. అనంతరం సమ్మక్క-సారలమ్మ జాతరలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అధికారులు వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిశోర్‌కుమార్, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, బోరిగం స్వామి, శీలం రమేశ్, రవి, మండలాధ్యక్షుడు రమేశ్ పాల్గొన్నారు.

మేడారం భక్తులు ఆర్టీసీ సేవలను వినియోగించుకోవాలి

తాత్కాలిక బస్టాండ్ పనులు ప్రారంభిస్తున్న ఆర్టీసీ అధికారులు

కాజీపేట, ఫిబ్రవరి 11 : మేడారం భక్తులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్-2 డిపో మేనేజర్ సురేశ్ అన్నారు. కాజీపేట రైల్వే స్టేడియంలో తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు పనులకు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాత్కాలిక బస్టాండ్‌లో నాలుగు క్యూలైన్లు, కౌంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా మరుగుదొడ్లు, డ్రింకింగ్ వాటర్, విచారణ కౌంటర్లు, మెడికల్ క్యాంపు, రైల్వే స్టేషన్‌ల్లో దిగిన భక్తులకు సూచన బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భాస్కర్, ప్యాసింజర్ గైడ్ రవీందర్ పాల్గొన్నారు.

ఎఫ్ఎల్‌సీ ప్రక్రియ పరిశీలన

ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను పరిశీలిస్తున్న కేంద్ర పరిశీలకుడు తిలైవెల్

కాశీబుగ్గ, ఫిబ్రవరి 11: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని గోదాముల్లో ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను కేంద్ర పరిశీలకుడు, పాండిచ్చేరి రాష్ట్ర ఎఫ్ఎల్‌సీ నోడల్ అధికారి బి.తిలైవెల్ ఆదివారం సందర్శించారు. వరంగల్ కలెక్టర్ పి.ప్రావీణ్యతో కలిసి ఈవీఎంలు భద్రపరిచిన గోదాములను పరిశీలించి ఎఫ్ఎల్‌సీల ప్రక్రియపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆర్డీవో వాసుచంద్ర, ఎన్నికల పర్యవేక్షకుడు రమేశ్, నాయబ్ తహసీల్దార్లు హనీఫ్, రంజిత్, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

'ఇళ్ల నిర్మా